# తెరచిరాజు

"ఆ బంటును అలాగే వుండనివ్వండి. తెరుస్తే రాజు" వినయంగా చెప్పాడు సత్యం.

"అవునోయ్. మరచేపోయాను. యెంత ప్రావీణ్యం వున్నా ఒక్కోసారి పప్పులో కాలు వేస్తాం." యింకో యెత్తు వేస్తూ ఆలోచనల్లో పడిపోయారు శేఖరంగారు.

"రాజు" తిరిగి హెచ్చరించాడు: వినయోద్రేకాల్ని మిళితం చేస్తూ.

"చూడు సత్యం యివాళ యింక ఆట యెలాగూ సాగదు. ఒకవేళ సాగినా యిది వరకు నేనెంత నేర్పరినో, ఆ సంగతి యివాళ్టితో నామరూపాలు లేకుండా పోతుంది. నాపేరు అలా చెరిగిపోక ముందే జాగ్రపడడం వుచితం. యేమంటావ్?"

ఒకపక్కన ఓటమి నంగీకరిస్తూనే మరోవంక దాన్నే పదిలపరచుకొంటున్నారు. యెలాగైనా పెద్దకుటుంబాల తీరే వేరు. ఇది సత్యం అంతర్వాహిని పలుకుల తళుకు.

"చిత్తం, అలాగే కానివ్వండి. నాకూ కాలేజీకి పొద్దుపోతోంది." మెల్లగా లేచాడు.

"కూర్చోవోయ్. అప్పుడే వెళ్ళి చేసేదేం ముంది గనుక. యింకా గంటా, గంటన్నర టైముంది."

ముందుకు సాగబోయే కాలు మరి సాగలేదు. సాగలేకపోవడం కాదు. యెంతటి మహత్తర శక్తులనైనా ఆలా ఆకట్టగలశక్తి దండనతో అబ్బదు. ఒకేమాట – అదైనా శేఖరంగారివంటి వారి మాటే మాట.

కూర్చోబోతూ సంశయంగా చూచాడు సత్యం. తెలుసుకున్నాడు అదే. అదే విచారరేఖలు. ముసురుకొన్న వార్ధక్యంలో అలుముకొన్న చీకటి రహదార్లు, అప్పుడప్పుడో దరహాసరేఖ మ్లానవదనాన్ని ఛేదిస్తూ మిణుక్కున మెరసి అంతలోనే తటిల్లున మాయమౌతుంది. అది వుపోద్ఘాతానికి పునరుద్ఘాటం. అది మామూలే; తగిలినగాయం మీద తిరిగి తిరిగి తగుల్తూంటే సహజంగా 'బొప్పి' కట్టి అలవాటుగా మారిపోతుంది. నిజమే కానీ....

"కానీ?"

అప్పుడప్పుడోసారి అద్దంలో చూచుకుంటే యీబొప్పి చెరిగిపోకూడదా భగవంతుడా? ఇదివరకటి అందం తిరిగి

గంటి వెంకటరమణ

రాకూడదూ? అనేకోర్కె 'గాయం'కన్న యెక్కువగా దహించివేస్తుంది. ఆలో చనతో సంఘర్షణ ప్రారంభించాడు సత్యం.

"చూడు సత్యం, మా రమణలేదూ. అ దెంత మంచిదనుకొన్నావు. బియ్యే పాసయింది. ఉద్యోగం చేస్తానంటుంది; పూర్వంనుంచీ వస్తున్న ఘోషాను యెలా కాదంటాను. వీధుల్లో మగవారికంట బడుతుం దనేగా హాస్టల్లో వుంచి చదివించాను. సంగీతంలో కూడా సరస్వతి కటాక్షించింది. ఇక చిత్రకళ. దాని పుట్టిల్లే. నువ్వు చూడలేదుగాని రతీదేవే అనుకో" వృద్ధుడి కనుకొలుకుల్లో రెండు కన్నీటి బిందువులు అల్లల్లాడాయి.

గాలికి టప్పున కిందపడేవే. అంతెందుకు; ముడుతలుపడ్డ కనుదోయిలో అవి యెంత సేపు నిలువగలవు?

"అరె! మీరు విచారిస్తూంటే నేను యిక్కడే వుండడంవల్ల మీ బాధను మరింత ద్విగుణీకృతం చేస్తున్నవాడి నౌతున్నాను"

సత్యంగొంతు ఆవేదనాపూరితమైంది.

కొద్దిక్షణాల తరువాత తేరుకొన్నారు. "నిజమేనోయ్. నాకు తెలియకుండానే నేను ఊహాలోకంలో చాలా దూరమే పోతూంటాను. తత్ఫలితమే యిది." కన్నీరు చేత్తోతుడుచుకుంటూ పరోక్షంగా చూపించారు.

"పెద్దవారు. మీరే యిలా డీలాపడిపోతే యెలా చెప్పండి. ఈ వృద్ధాప్యంలో కన్నీటితో బ్రతుకును భగ్నం చేసుకోవచ్చా." తనకు చేతనైనవిధంగా వోదార్పు వచనాలు పలికాడు.

"నీకీ సామెత తెలుసా?" హఠాత్తుగా అడిగారు.

"ఏసామెతండీ?", కుతూహలం చూపకుండా యెలా వుండగలడు.



"అన్నీ వున్నాయిగాని అంచుకు తొగరు లేదట. యిది విన్నావా."

"ఆఁ విన్నానండి – మా అమ్మే యెప్పుడూ అంటూండేదట. అలాగని మా నాన్నగారు అన్నారు."

"అంటే మీ నాన్న యింకా సజీవులే నన్నమాట. యెవరో అన్నారని నమ్మి యింతకాలం నీకు తండ్రి లేరనే అనుకొన్నాను బాబూ."

"ఈ సారి సత్యంముఖం నల్లబడింది. ఇదీ నిజమేనండి–ఇదిపదేళ్ళనాటి మాట. యింకా కొద్దిగా జ్ఞాపకం వుంది.

"అలాగా బాబూ. ఇంతకూ ఆ సామెత యెందు కొచ్చిందంటే మా రమణలేదూ, అది లక్ష్మీ సరస్వతుల కలయిక. అటువంటి పిల్ల సాధారణ కుటుంబాల్లో వుండవలసినదికాదు. అందుకే మా నాన్నగారు అంటూండేవారు. 'ఒరేయ్ శేఖరం, యీ పిల్ల మనపాలిట దేవతరా. దీన్నిమాత్రం కష్టపెట్టకు. అన్ని విషయాల్లో యెలా వున్నా జీవిత భాగస్వామ్యంలో మాత్రం జాగ్రత్త. ఇటు దీన్ని నొప్పించకూడదు; అటు సమాజాన్ని వొప్పించేట్లు యెలా చేస్తావో' అని: అటువంటి రమణకు..."

సంభాషణ తెగిపోయింది. మధ్యలో దగ్గుతెర వుక్కిరి బిక్కిరి చేస్తోంది. పెద్దవాళ్ళ తీరే అంత. సంభాషణలో విచిత్రంగా సందిగ్ధాన్ని మిళాయిస్తారు. కానిపక్షంలో వుండనే వుంది యీ"దగ్గు" అనబడే అస్త్రం.

మళ్ళా ప్రారంభించారు.

"మా రమణ వ్రాసే కథల సంఖ్య లెఖ్ఖల్లో తేలదు. అందరూ దాన్ని చూసి మెచ్చుకునేవారే. కానీ అదేం చిత్రమో ఒకటీ అచ్చు అయ్యేదికాదు. తిరిగివచ్చిన తన కథల్ని చూసుకొని పెళ్ళిసంబంధం వద్దన్న మగపెళ్ళివారిమీద వుండే అక్కసు యెలా తీర్చుకొంటామో అదే విధంగా తిట్టుకొనేది. 'వెధవచెత్త కథలు వేస్తారు, నాది వేసుకోరే విఁటో?' అని యేడ్చేది. అందుబాటులో వున్నదీ, నాకు చేతనైంది చేయగలను కానీ ఇటువంటివాటికి నేనేం చెయ్యగలను? 'కథ' వ్రాసి దాని డబ్బుకోసం ఆశించే దైతే యేమైనా అనుకోవచ్చు. కానీ...ఖ్యాతే కావాలనుకునేదానికి యీ ఎడిటర్లు చేసే నిరాశ అంతా యింతా కాదు."

వాచీవంక చూసుకుంటున్న సత్యం ముఖకవళికల్ని గమనించి "యిక రెండు నిమిషాలు. ఇవాళ యేవిఁటో పూర్తిగా నీకీ కథచెప్పాలి. అందుకే మనసు చేసే గందరగోళానికి తట్టుకోలేకపోయాను చిటికెలో చెప్పేస్తాను; కూర్చోవోయ్."

అభ్యర్ధన తిరస్కరించలేకపోయాడు.

"ఒకసంగతి మనసులోనే దాచుకో నాయనా..." విచారంగామారిపోయింది, అంతటి శేఖరంగారి ముఖం. తెల్లటి ముఖంలో నెత్తురు క్షణం మాయమైంది. పాలిపోయిన ముఖంలో జీవంలేదు; కళ లేదు.



"యేవిఁటంటే, నేనూ మీ రమణతో సమానమే. పోగా ఆవిడ స్త్రీ, నేను పురుషుణ్ణి.

వృద్ధుని హృదయం తటిల్లున ఆగిపోయేదే. పిడుగుపాటు తిన్న వృక్షాగ్రం నేలకూలినట్లయింది. కాలం స్తంభించినట్లయింది. పృథ్వే మాయమైందా అని అనిపించింది క్షణం. వణికే స్వరంతో పరీక్షగా చూస్తూ "యేవిఁటి బాబూ అంటున్నావు" అడిగారు. సాన పట్టి పదును పెట్టిన కత్తికి తుప్పుండడం సహజమనిపించదు. అందుకే అలా నిలబడగల్గింది అతని హృదయం.

చెప్పాడు సత్యం. "నేనూ మీ రమణా సమానమే."

ఇదేమాటకు యిదే జవాబుగా యెప్పుడో యిచ్చినట్లయింది. ఇదే వాతావరణం. గతజన్మ తాలూకు ప్రశ్నా? యేమో మరి.

"యేవండి, యేవన్నా తప్పుగా అన్నానా?" కలవరపాటుతో అడిగాడు సత్యం.

ఏ తండ్రీ తనకూతురు, అందునా అన్నిటిలో అందెవేసిన, ప్రాణంగా ప్రేమించిన కూతుర్నిగురించి అడగడం యిష్టపడడు. తనంత తాను చెప్పగలడు. రెట్టించి అడిగితే అతని క్రోధంకూడా అంతకు రెట్టింపు ఔతుంది. బహుశః తను పురుషుడు. వారాలు చేసుకునే తను, ఆ చెప్పేవ్యక్తి చెప్పింది వినకుండా యిలా అడ్డుప్రశ్నలు వేస్తే యెంతప్రమాదం.

వృద్ధుడు నిలువెల్లా వణికిపోతున్నాడు. క్రోధంతో కాబోలు.

శేఖరంగారి వదనంలో చివరి సందేశం మిగిలింది.

"కాదు. నువ్వడగడంలో తప్పేవీఁ లేదు. కానీ ఒకటి – ఆ సామెతప్రకారం

నా కూతురు అన్నీ వుండీ ఐదవతనానికి దూర మైంది. అదో బాల వితంతువు" అంటూ ఆగారు.

ఐతే అది క్రోధంకాదు. పుత్రిక దురదృష్టాన్ని మననం చేసుకొంటూంటే వెల్లడి అయ్యీ కాలేని ఆక్రందన. "నీలాగేచాలామంది యీయింటికివారాలు వెతుక్కుంటూవచ్చేవారు" అంటూ ఆగి, "ఇక నీకు కాలేజీకి టైమయిందికాబోలు" అన్నారు.

అంటే 'వెళ్ళు' అని చెప్పలేక 'దయ చేయ్' అని చెప్పేతంతు. పుస్తకాలు. చేత్తోపట్టుకొన్నాడు. ముందుకుపోబోతూ,

"బాబూ...! సత్యం, ఒకమాట"

కొద్దిగా విసుగే అనిపించింది. అయినా తప్పదు.

"ఈ చదరంగం నీదగ్గరే వుంచుకో, యేకాలానికి యే మౌంతుందో". ఆశ్చర్య పోయాడుఒకక్షణం.ప్రాణంకంటేమిన్న. ఇకతను ఆ యింటికి వెళ్ళకూడదు. బహుశః అతని పుత్రికమీదే అనుమా నించి వుండవచ్చు. ఉహుఁ; అతనికి తనమీద అనుమానం కావచ్చు.

మౌనంగా నిష్క్రమించాడు తను.

ఆ సాయంత్రమే తనకు విషాదవార్త అందింది. ఈ వృద్ధాప్యంలో విషం తాగవలసిన అవసరం యేంకల్గిందో. చేతిలో వున్న కవరు చిరిగింది. శేఖరం గారు వ్రాసిన వుత్తరం ముందుకు వచ్చి చదవమని వేధిస్తోంది.

"సత్యం! కథ అసంపూర్తిగా ఆగి పోయింది. నువ్వు సత్యానివి.నాసత్యానివి. నా ప్రాణానివి. చిన్నప్పుడు రమణ అనేది "నాన్నా! ఆరాజును నాకిచ్చెయ్ ఆడుకుంటాను" అని. కానీ యివ్వలేదు. బాల్యంలో యిచ్చిన రాజును భగవంతుడు కూడా ఆడుకోనివ్వలేదు. ఇక పోగా మిగిలింది "రాజు". ఆ రాజు వర్ణం "నాది" కాదనే అహంకారంతో యింట్లోంచి వెళ్ళగొట్టాను. పర్యవ సానం. మర్నాడు నా రమణ బాల వితంతువు. ఎదో అనుకొని రాజుతో లేచిపోయింది. (ఇది లోకం అనుకొనే మాట). అయినా నాముఖం చూడలేక నువ్వు పుట్టాక చనిపోయింది. యే యువకుడైతే వారాలకోసం వచ్చి నా ప్రాణాన్ని (రమణను) తీసుకపోయాడో ఆరమణకొడుకే నువ్వని యివాళ తెలుసు కొన్నాను. యెలాగో తెలుసా? నేనూ, మీ రమణా సమానమే అన్నావు. ఒక ప్పుడు మీ నాన్నఅలాగే అన్నాడు. అదే మాట, అదేక్రాపు, అదే రూపు, ఆ రాజు. ఈ సత్యం అంటే హృదయం ఛెళ్ళు మంది. సందిగాయిపెట్టె తెరిచాను. నీ ఫొటో. నువ్వుఅడిగినప్పుడు యివ్వలేదు 'రాజు'ను. మీ అమ్మ అడుగుతే యివ్వలేదు. ఇక కాదనను నాన్నా. నీదే చదరంగం. నీ రూపు వెంటనే పోల్చు కున్నాను. ముఖకవళికల్లో మార్పు కనబరచలేదు. నీరాజును నీ

"మీ కోడిని దొంగిలించిన మనిషి అతడే నని మీరు చెప్పగలరా ?"
"మీరు క్రాస్‌పరీక్ష మొదలుపెట్టిన తరువాత నాకు అసలు కోడంటూ ఉండేదా అని అనుమానమొస్తోంది."

---

కిచ్చేశాను. అడిగింది యివ్వకపోతే వచ్చే నష్టం యిన్నేళ్ళ అనుభవంలో జీర్ణించుకొన్నాను. నాన్న తెరుస్తే రాజు అనేది రమణ. అన్నటుగానే జరిగింది, ఒకేసారి తెరచిన ఘోషలోంచి బయట పడింది రాజు. కాదు రాజ్ఞి. నువ్వే నాసత్యానివి. ఇంక రాయలేను. నువ్వొక కుల హీనుడవు. రేపు మళ్ళీ భోజనానికి వస్తావు. తెలిసి యెలా పెట్టగలను. అమ్మ బ్రాహ్మణివైతే పుత్రుడు కాలేదు. నీకీ నగ్నసత్యం యెలాతెలుస్తుంది. నేను చెప్పలేను. అందుకే యింత కఠోరమైన జీవిత పరిధిలోం, నిష్క్రమిస్తున్నాను. ఈ సమాజం తాకిడికి యీ వయసులో తట్టుకోలేను. 'నీ కొడుకుకు అన్నం పెట్టలేని నికృష్టుణ్ణని' మీ అమ్మను క్షమాభిక్ష కోరాలి''

"మీ తాత, శేఖరం"

గిర్రున తిరిగి పోతున్నయ్ అక్షరాలు. భూమి బ్రద్దలైందా ? అనిపిస్తోంది. కర్తవ్యతా విమూఢుడే అయ్యాడు సత్యం. "ప్రతీకారమా !'' మనసు హెచ్చరిక చేస్తోంది. "కాదు, యెన్నటికీ కాదు. కొందరు అన్నీ వుండి అదృష్టహీను లౌతారు. కారణం యీ సమాజం. కట్టుబాట్లకు లొంగితీరాలి. తన కర్తవ్యం చాలావుంది. ఏకాకిఆయిన తాతగారి కర్మకాండ పూర్తి చేయాలి.

"రమణ..."

ఆశ్చర్యంగా తల పంకించాడు. అపోహల పొరలు కరిగిపోయాయి. పాదాలు ముందుకు సాగాయి. తనకు యెవ్వరూ లేరంటే యేమీ అనుపించదు. క్షణం క్రితం వుండి అంతరిక్షాన మాయమైతే ఆ హృదయగతస్థితి వూహ కందనిది - వర్ణనాతీతమే - మరి.